# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 78 | పేజీలు: 4 | వెల: రూ.4/- | ఆదివారం 16 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## నౌగామ్ పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

### అనుకోకుండా జరిగిన ప్రమాదమే

న్యూఢిల్లీ, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది.


## తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు

# విన్ గ్రూప్ ఆసక్తి

### సీఎం రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ సీఈవో భేటీ


### ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్ రెడ్డి

### ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్ల ఏర్పాటుకు విన్ గ్రూప్ సంస్థ వెల్లడి



హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.



### ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను

# ప్రజలు తిరస్కరించారు

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

### దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచన

### మాజీ ప్రధానులతో పని చేసిన కాంగ్రెస్ సీనియర్లు రాహుల్ తీరుతో అసంతృప్తి

### కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని మరోసారి రుజువైందీ


న్యూఢిల్లీ, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

కులతత్వ విషాన్ని చిమ్మేవారిని, ముస్లిం లీగ్-మావోయిస్టు భావజాలం కలిగిన వారిని బీహార్ ప్రజలు తిరస్కరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. సూరత్‌లో స్థిరపడిన బీహారీలు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, దశాబ్దకాలంగా ఓటములపై కాంగ్రెస్ పార్టీ ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారని ఆయన అన్నారు. మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో పనిచేసిన కాంగ్రెస్ జాతీయ నాయకులు కూడా రాహుల్ గాంధీ వ్యవహారశైలితో తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ మిత్రపక్షాలు, కార్యకర్తలకు కూడా పరాజయం గురించి వివరించే పరిస్థితి ఆ పార్టీలో లేదని ..మిగతా 2లో

# రాహుల్‌ని కలిసిన రేవంత్ బృందం

న్యూఢిల్లీ, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.



## హరీశ్‌రావు నైజం

# మోసం చేయడమే

### కవిత తీవ్ర విమర్శలు

### పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ

### కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అలవాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి ..మిగతా 2లో




## తెలంగాణ హైకోర్టు

# వెబ్‌సైట్ హ్యాక్

### పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్

### సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే ఉదయం)



తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, ఆపదలో ఉన్నానని డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.




# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే ఉదయం)

తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండి పోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు ..మిగతా 2లో


# హరిహరుల సుతుడే అయ్యప్ప ఆడియో ఆవిష్కరణ

### టి యూ డబ్ల్యూ జె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

### కుమ్మరి రామచందర్ గురు స్వామి

### చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు రెడ్డి మోని యాదయ్య

మొయినాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం) హరిహరుల సుతుడే అయ్యప్ప ఈ అవని పైన ఆశ్చర్యంగా వెలిసినాడే అయ్యప్ప అంటూ నూతనంగా ఆడియో కుమ్మరి రామచంద్ర గురుస్వామి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, మోని యాదయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. శనివారం మొయినాబాద్ మండల పరిధిలో కనకమామిడి అయ్యప్ప స్వామి దేవాలయంలో కనకమామిడి గ్రామానికి చెందిన కుంటి వెంకట్ రెడ్డి ఏర్పాటుచేసిన మహాపడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు నిర్మాతగా రచన గానం తలారి శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సిడి ఆడియో ఆవిష్కరణ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... కార్తీక మాసంలో ప్రతిఏటా అయ్యప్పమాల ధరించి నిష్ఠ నియమాలతో అంకిత భావంతో 41 దీక్షలు పూర్తిచేసుకుని శబరిమలలో కొలువుదీరిన మణికంఠుని దర్శనం



అయ్యప్ప స్వామి ఆడియో ఆవిష్కరణ చేస్తున్న శ్రీకాంత్ రెడ్డి

చేసుకుంటారు ఈ సందర్భంగా అయ్యప్ప చరిత్రను ఒక పాట రూపంలో చిత్రీకరించి భక్తులకు అర్థం అయ్యేవిధంగా రూపొందించిన నిర్మాత బేగరి రాజు రచన గానం తలారి శ్రీనివాస్ కళాకారులను అందరూ ప్రశంసించారు .ఈ కార్యక్రమంలో కుమ్మరి జనార్దన్, రాజు గౌడ్, కొట్టం సంపత్ కుమార్, అవుసుల శేఖర్ చారి, చాకలి యాదయ్య,రాజు నాయక్, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



మహా పడిపూజ చేస్తున్న గురుస్వామి వెంకటరెడ్డి

## అయ్యప్ప గురు స్వామి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో 25వ ఘనంగా మహా పడిపూజ

మొయినాబాద్, నవంబర్ 16(నమస్తే ఉదయం) మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామానికి చెందిన కే వెంకట్ రెడ్డి గురుస్వామి అయ్యప్ప స్వామి 25వ పడిపూజ ఘనంగా నిర్వహించారు. శనివారం రామచంద్ర గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప స్వాములు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

మొదటి పేజీ తరువాయి...

గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# నౌగామ్ పేలుడు ఉగ్రకుట్ర కాదు

### అనుకోకుండా జరిగిన ప్రమాదమే

### జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

### ప్రమాదంపై ఊహాగానాలు వద్దు: కేంద్ర హెూంశాఖ



శ్రీనగర్, నవంబర్ 15 (నమస్తే ఉదయం) శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడుతీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్ర కుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈ పేలుడు ఉగ్రవాదులు చేసిన దాడి కాదు. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగింది" అని స్పష్టం చేశారు. పేలుడుకు సంబంధించిన పరిస్థితులను, దర్యాప్తు వివరాలను ఆయన మీడియాకు వివరించారు.నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి.నౌగామ్ ఘటన ప్రమాదమే అని అధికారులు భావిస్తుండగా.. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. ఈ పీఏఎఫ్ఎఫ్ సంస్థ.. పాకిస్థాన్ ఆధారిత ఉగ్ర సంస్థ జైష్-ఎ-మహ్మద్‌కు అనుబంధంగా పని చేస్తుందని భద్రతా సంస్థలు గుర్తించాయి. అయితే డీజీపీ నలిన్ ప్రభావత్ ఈ ఉగ్ర సంస్థ చేసిన ప్రకటనను ఖండించారు. వారు కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ప్రస్తుతం గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నారు. ఉగ్ర కుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటికీ.. ఈ పేలుడు ప్రమాద వశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు. పేలుడుపై కేంద్ర హెూం మంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ పేలుడు ధాటికి 9మంది మరణించగా, 32మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హెూం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు.హరియాణాలోని టెర్రర్ మాడ్యూల్‌పై దర్యాప్తు చేస్తున్న సమయంలో భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు, రసాయనాల నిల్వలను స్వాధీనం చేసుకున్నాం. వాటిని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలోని బహిరంగ ప్రదేశంలో భద్రంగా ఉంచాం. తరువాత వాటిని ప్రామాణిక, నిర్దేశిత విధానంలో ఫోరెన్సిక్, రసాయన పరీక్షకు పంపాం. భారీ స్థాయిలో పేలుడు పదార్థాలు ఉండడం వల్ల గత రెండు రోజులుగా ఈ ప్రక్రియ నిరంతరంగా జరుగుతూనే ఉంది. అయితే ఆ పేలుడు పదార్థాలు చాలా సున్నితమైనవి కావడం వల్ల, నిపుణుల పర్యవేక్షణలో వాటిని జాగ్రత్తగా నిర్వహిస్తున్నాం. అయితే నవంబర్ 14 రాత్రి 11.20 గంటల సమయంలో ప్రమాదవశాత్తు భారీ పేలుడు సంభవించింది. ఈ దురదృష్టకరమైన ఘటనలో 9 మంది ప్రాణాలు కోల్పోగా, 27 మంది పోలీసు సిబ్బంది, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ తీవ్రంగా దెబ్బతింది. చుట్టుపక్కల ఉన్న కొన్ని భవనాలు కూడా దెబ్బతిన్నాయి. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు. ఇంతకు ముందు జమ్మూకశ్మీర్ పోలీస్ చీఫ్ నళిన్ ప్రభాత్ మాట్లాడుతూ, నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడు ప్రమాదవశాత్తు జరిగిందని, ఎలాంటి ఉగ్రదాడి జరగలేదని పేర్కొనడం గమనార్హం.ఇటీవలే దిల్లీలో ఎర్రకోట మెట్రో స్టేషన్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13 మంది మరణించగా, అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. దీనికి ప్రధాన కారణం వైట్‌కాలర్ టెర్రరిస్ట్ డాక్టర్ ఉమర్ మహ్మద్. వాస్తవానికి ఈ పేలుడుకు ముందే జమ్మూకశ్మీర్ పోలీసులు భారీ ఉగ్ర కుట్రను ఛేదించారు. హరియాణాలోని ఫరీదాబాద్ నుంచి అమ్మోనియం నైట్రేట్, పొటాషియం నైట్రేట్ సహా సల్ఫర్‌తో కూడిన 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. హరియాణాలోని ఫరీదాబాద్‌లో డా.ముజమ్మిల్, డా.అదీల్‌ను అదుపులోకి తీసుకున్నారు. దీంతో వారికి కారు ఇచ్చిన పుల్వామాకు చెందిన డాక్టర్ ఉమర్ మహ్మద్ భయపడ్డాడు. దీనితో అతడు ఎర్రకోట సమీపంలో కారుతో వచ్చి భారీ పేలుడు జరిపినట్లు పోలీసు వర్గాలు గుర్తించాయి. డీఎన్ఏ టెస్ట్‌లో ఉమర్ ఆ పేలుడులో మరణించినట్లు నిర్ధరణ కూడా అయ్యింది. ఈ కేసుపై ఇంకా దర్యాప్తు కొనసాగుతున్న వేళ, జమ్మూకశ్మీర్‌లో ఈ పేలుడు జరగడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది



## మాలిక్ కియా సర్వీస్ సెంటర్, కియా క్లావీస్ ఈవి వాహనాన్ని ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 15 (నమస్తే ఉదయం) మాలిక్ కియా సర్వీస్ సెంటర్ నిర్వాహకుల ఆహ్వానం మేరకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాలిక్ కియా సర్వీస్ సెంటర్, కియా క్లావీస్ ఈ వి వాహనాన్ని శనివారం ప్రారంభించారు. అనంతరం మాలిక్ కియా సర్వీస్ సెంటర్ నిర్వాహకులు బండి రమేష్ కు శాలువాద సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కరణ్ మాలిక్ డైరెక్టర్, శివ చౌదరి, హేమన్, యాకుబ్ రెడ్డి, మహేష్ బాబు, శ్రీవాని, రాజు రెడ్డి , సుదర్శన్ ,రమణ, వరుణ్ పాల్గొన్నారు.



## దిల్ కుష్ నగర్ బస్తీకీ ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలి

### ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణికీ వినతిపత్రం ఇచ్చిన సీపీఎం పార్టీ

కూకట్ పల్లి, నవంబర్ 15 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ బస్తీకి గతంలో 18 సంవత్సరాలు ఆర్టీసీ బస్సు నడిచింది. ఈ మధ్యకాలంలో నూతన సీసీ రోడ్ల పనుల సందర్భంగా బస్సు ఆగిపోయిందని, తిరిగి మరల బస్సును ప్రారంభించాలని ఆర్టీసీ డిప్యూటీ రివినల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి కీ సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నో దపాలుగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్న డిపో మేనేజర్ కి వినతి పత్రాలు ఇచ్చిన బస్సు సౌకర్యం కల్పించడంలో డిపో మేనేజర్లు సానుకూలంగా లేకపోవడం ప్రజల సమస్యలను పట్టించుకోనట్టే భావిస్తున్నామని అన్నారు. కూకట్ పల్లి డిప్యూటీ రెవినాల్ మేనేజర్ అపర్ణ కళ్యాణి వినతిపత్రం ఇచ్చి దిల్కుష్ నగర్ కి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. దిల్ కుష్ నగర్ బస్తికి బస్సు సౌకర్యం వచ్చేవరకు సిపిఎం పార్టీ ప్రజల పక్షాన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలనగర్ మండల కమిటీ సభ్యురాలు ఏ.విజయ, నవ్య, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.



## హరీశ్‌రావు నైజం మోసం చేయడమే

మొదటి పేజీ తరువాయి...

దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

## ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారు

మొదటి పేజీ తరువాయి...

ఆయన విమర్శించారు. ఈవీఎంలు, ఎన్నికల సంఘం, ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిందించే సులభ మార్గాన్ని కాంగ్రెస్ పార్టీ ఎంచుకుందని ఆయన అన్నారు. కులతత్వ విషాన్ని చిమ్ముతున్న వారిని ప్రజలు తిరస్కరిస్తారని బీహార్ ఎన్నికలు మరోసారి రుజువు చేశాయని ఆయన అన్నారు. దళితులు అధికంగా ఉండే 38 స్థానాల్లో ఎన్డీయే 34 స్థానాలను గెలుచుకుందని ఆయన తెలిపారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో

# ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలి



నెహ్రూ నగర్‌లో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్న మర్రి రాజశేఖర్ రెడ్డి



భక్తులకు భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

### ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే

మల్కాజిగిరి, నవంబర్ 15 (నమస్తే ఉదయం) శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ హాజరై పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తనవంతుగా ఒక లక్ష రూపాయలను ఆర్థిక సహాయంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారుఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి, అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఆశీర్వదించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎంతో అంగరంగ వైభవంగా జరిగింది. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుక ప్రాంత ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు బాలరాజు, కనకయ్య, మల్లేష్, నరసింహ, నాగరాజు, రామచందర్, సిద్ధులు, సుధామ, రవి, అశోక్, స్థానిక భక్తులు, మహిళా సంఘాలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి గెలుచుకున్న పల్లెటూరి కుర్రాళ్లు - గద్వాల్ జిల్లాకు గర్వకారణం

### అభినందించిన రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల్ జిల్లాకు చెందిన పల్లెటూరి కుర్రాళ్ళు రూపొందించిన షార్ట్ ఫిల్మ్, పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా 21 అక్టోబర్ 2025న నిర్వహించిన రాష్ట్రస్థాయి షార్ట్ ఫిలిం పోటీలో రెండవ బహుమతిని సాధించింది. హెల్మెట్ లేకుండా త్రిబుల్ రైడింగ్ చేస్తూ వెళ్లే యువకుల నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాన్ని చూపిస్తూలి"రెకమండేషన్లు కాదూ రోడ్డు భద్రతా నియమాలే మీ ప్రాణాలను కాపాడతాయి"అనే సందేశాన్ని అందించిన ఈ లఘు చిత్రం రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు పొందింది. ఈనెల14 న హైదరాబాద్ ఎల్బీనగర్ స్టేడియంలో జరిగిన అవార్డు కార్యక్రమంలో తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా పల్లెటూరి కుర్రాళ్లు బహుమతిని అందుకున్నారు. జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించిన టీమ్ సభ్యులు ఖదీర్, దేవేందర్, హరిప్రసాద్, రాజు, పరశురాశీ లను అభినందించారు. ఈ విజయంతో జోగులాంబ గద్వాల్ జిల్లా రాష్ట్రంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది.



## హమాలి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బైరగోని బాలరాజ్, రాపర్తి రాజు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(నమస్తే ఉదయం): ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ద్వితీయ మహాసభసిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది ఈ మహాసభలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బైరగోని బాలరాజ్, రాపర్తి రాజు ,కోశాధికారిగా చిట్యాల సోమన్న, జిల్లా ఉపాధ్యక్షులుగా అపరాధపు రాజు, భామండ్లపెల్లి పెంటయ్య , బోరెల్లి సోమయ్య, సహాయ కార్యదర్శిగా గుండెబోయిన రాజు, కమిటీ సభ్యులుగా పెండ్లి భాస్కర్, కొంగరి నర్సయ్య, కుల్ల రామచందర్ పాండ్యాల అంజయ్య, కొమురయ్య, గంగుల రాజిరెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్ తదితరులు ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బైరగోని బాలరాజ్, రాపర్తి రాజు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తెచ్చి ఈ దేశంలో ఉన్నటువంటి బడా కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలు కాపాడుతుందని అన్నారు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేసి కార్మికులకు సామాజిక భద్రత చట్టం తేవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అన్ని రకాల పనులు చేస్తున్న హమాలి కార్మికులను ఏకం చేస్తామని వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. నవంబర్ 27న ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభ జనగామలోనే నిర్వహించి రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టేందుకు ఈ మహాసభ వేదిక కానుందని మహాసభ జయప్రదానికి కార్మిక వర్గం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.



## చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కుర్వ హన్మంతు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(నమస్తే ఉదయం) గట్టు మండలం ఆలూరు గ్రామానికి చెందిన గోవింద్ అనారోగ్యం బాధపడుతూ కర్నూల్ మెడికోర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీ కుర్వ హన్మంతు శనివారం చికిత్స పొందుతున్న గోవింద్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చైర్మన్ తో పాటు నాయకులు యుగేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



### కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు

# ఎల్లవేళల అండగా ఉంటుంది

### 50వేల రూపాయల సీఎం సహాయనిదిని అందజేసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 15 (నమస్తే ఉదయం)నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఫతేనగర్ డివిజన్ కి చెందిన బొడ్డల మను, బేబీ వరుణ్ 50వేల రూపాయల చెక్కు మంజూరైనది. కూకట్ పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి ధరకాస్తూ చేసుకోగ 50,000/- రూపాయలు మంజురు అయినవి. అట్టి చెక్కులను బండి రమేష్ చేతులమీదుగా శనివారం కూకట్ పల్లి నియోజకవర్గం హేమ దుర్గ భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, తూము సంతోష్, తోటరాజు, నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్ర బండి రమేష్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడు జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (నమస్తే ఉదయం): 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా జనగామ జిల్లా కేంద్ర గ్రంథాలయం లో నవంబర్ 16 ఆదివారం (నేడు) మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్వహణలో జనగామ రచయితల సంఘం ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించబడుతుందని, కావున కవులు కళాకారులు తమ యొక్క కవితలతో పాటలతో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జనగామ రచయితల సంఘం అధ్యక్షుడు నక్క సురేష్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారు.



### ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే

# విక్రయించాలి

### కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్దన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్15(నమస్తే ఉదయం)రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి లబ్ది పొందాలని కేటిదొడ్డి మండల వ్యవసాయ అధికారి రాజవర్దన్ రెడ్డి సూచించారు. శనివారం కేటిదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాని కొండాపురం ఏఈఓ ప్రి యాంకతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని పరిశీలించడంతోపాటు రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ప్రభుత్వం సన్న రకం వడ్లకు నిర్ణయించిన మద్దతు ధరతో పాటు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు. అందుకు గాను తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని, బయటి మార్కెట్‌లో విక్రయించి రైతులు మోసపోకుండా ప్రభుత్వం కేటాయించిన, నిర్ణయించిన మద్దతు ధరలకు విక్రయించుకోవాలని కోరారు. ఏఓ వెంటా ఐకేపీ నిర్వాహకులు, రైతులు ఉన్నారు.



జవహర్ నగర్ లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి

# ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మి అండగా ఉంటుంది

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ) నవంబర్ 14 ( నమస్తే ఉదయం ):- ఆడబిడ్డల పెండ్లిలకు కళ్యాణ లక్ష్మి అండగా ఉంటుందని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో రెవిన్యూ కార్యాలయం వద్ద కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి , మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డల పెండ్లిలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లు అండగా ఉంటాయని చెప్పారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెవిన్యూ కార్యాలయంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు మంజూరు అయినా (55) షాదీ ముబారక్ కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బందితోపాటు టిఆర్ఎస్ నాయకులతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 17 నుండి

# పత్తి కొనుగోలు బంద్

### ఈ నెల 17న కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దు

### ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న రైతులు పత్తి అమ్మకమునకు జిన్నింగ్ మిల్లుల వద్దకు రావద్దు

### జనగామ జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర రెడ్డి సూచన

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 15 (నమస్తే ఉదయం) : ఈ నెల 17 నుండి పత్తి కొనుగోలు బంద్ చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపు ఇచ్చిన సందర్బంగా రైతులు కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న రైతులు పత్తి అమ్మకము నకు 17వ తేదీ నుండి జిన్నింగ్ మిల్లుల వద్దకు, వ్యవసాయ మార్కెట్ల వద్దకు రావద్దని జనగామ జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర రెడ్డి రైతులకు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3, ఎల్-4 విధానాలు ఎత్తివేసి, అన్ని జిన్నింగ్ మిల్లులను ఒకే విధానము క్రిందికి తీసుకు రావాలని, స్లాట్ బుకింగ్ విధానాన్ని ఎత్తి వేయాలని భారత పత్తి సంస్థ (సిసిఐ) కు విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ రాష్ట్ర జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ ఇచ్చిన బంద్ నేపథ్యంలో రైతులు గమనించి కపాస్ కిసాన్ మొబైల్ యాప్ నందు స్లాట్ బుకింగ్ చేసుకోవద్దని, ఇప్పటికే స్లాట్ బుక్ చేసుకున్న రైతులు పత్తి అమ్మకమునకు జనగామ జిల్లాలోని వ్యవసాయ మార్కెట్ల వద్దకు, జిన్నింగ్ మిల్లుల వద్దకు తమ పత్తిని తీసుకు రావద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పత్తి కొనుగోళ్ళు ప్రారంభమైన వెంటనే పత్రికా ప్రకటన ద్వారా, సోషల్ మీడియా ద్వారా రైతులకు సమాచారము ఇస్తామని రైతులు సహకరించ గలరని కోరారు.

# మహిళలను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు



అవగహన కార్యక్రమం పాల్గొన్న యువకులు



సైబరాబాద్ హ్యుమెన్ ట్రాఫికింగ్ అధికారం అరెస్టు చేసిన ట్రాన్స్ జెండర్లు .

## విమెన్ అండ్ చిల్డ్రన్ సిటీ వింగ్

### డిప్యూటీ పోలీసు కమిషనర్ కే.సృజన

శేరిలింగంపల్లి : నవంబర్ 15, (నమస్తే ఉదయం) మహిళలను వేధించి ఇబ్బందులకు గురిపై కఠిన చర్యలు తీసుకుంటమని సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ కే. సృజన హెచ్చరించారు. సైబరాబాద్ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం నిర్వహించిన డ్రైవ్‌లో ఐదుగురు ట్రాన్స్‌జెండర్లు 22 మంది సెక్స్ వర్కర్లను అదుపులోకి తీసుకున్నామని వీరితో పాటు మూడు పిటా కేసుల్లో నాలుగురు బాధితులను రక్షించగా 08 మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. కమిషనరేట్ పరిధిలో వారం రోజులు పాటు నిర్వహించి డ్రైవ్ లో పలువురు నిందితులను అరెస్టు చేసినట్లు ఆమె తెలిపారు. 140 డీకాయ్ ఆపరేషన్లు నిర్వహించామని బహిరంగ ప్రదేశాల్లో మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన 87 మందిని ప్రత్యక్షంగా అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. వీరిలో 82 కేసులు పేట్టీ కేసులు బుక్ చేశామని మిగిలిన వారికీ కుటుంబ సభ్యులు సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు డీసీపీ చెప్పారు. మహిళా బాధితుల నుంచి వివిధ మార్గాల ద్వారా 14 ఫిర్యాదులు షీ టీమ్స్ వచ్చాయని ఇందులో కొందరికి ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్స్ (సిడీఈడబ్ల్యూ సెంటర్స్ ) ద్వారా భార్యాభర్తల మధ్య కుటుంబ వివాదాల్లో 28 కుటుంబాలను మళ్లీ కలపడానికి కృషి చేశామన్నారు. కమిషనరేట్ పరిధిలో అవగాహన కార్యక్రమాల్లో భాగంగా, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్, షీ టీమ్స్ వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని 304 మంది ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరికి మానవ అక్రమ రవాణా (హ్యూమన్, చైల్డ్ ట్రాఫికింగ్) ఈవ్ టీజింగ్, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మికత్వం స్టాకింగ్, సైబర్ మోసాలు మొదలైన అంశాలపై అవగాహన కల్పించామన్నారు. మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100 సైబర్ క్రైమ్స్ 1930 డైల్ చేయాలని వివరించామన్నారు. ఈ కార్యక్రమం అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శాస్త్రి పురం లో జాడు చలావ్ పేరుతో పాదయాత్ర చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

## ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో మైలార్‌దేవుపల్లి, శాస్త్రీపురం ప్రాంతాలలో పాదయాత్ర

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం): ఆమ్ ఆద్మీ పార్టీ మైలార్దేవుపల్లి కో ఆర్డినేటర్ డాక్టర్ బేగ్ ఆధ్వర్యంలో శనివారం మైలార్దేవుపల్లి, శాస్త్రీపురం డివిజన్ ప్రాంతాలలో జాడు చలావ్ అనే పేరుతో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం ఎ బేగ్ మాట్లాడుతూ, ప్రతి గల్లీ తిరుగుతు ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రజలకు కనీస మౌళిక సదుపాయాలు అందేలా పాలకులు, అధికారులపై ఒత్తిడి తీసుకురావడానికే ఈ పాదయాత్రలు అన్నారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర రాము గౌడ్, దిడ్డి సుధాకర్, హెమ సుదర్శన్ జిల్లోజు, జావీద్ షరీఫ్, లియాకత్ ఖాన్, దర్శనం రమేశ్, వివేక్, రమ్య గౌడ్ లు పాల్గొన్నారు.



పార్టీ గుర్తు చీపురు తో ఆ పార్టీ నాయకురాలు హేమ సుదర్శన్ జిల్లోజు

**త్వరలో రాజేంద్రనగర్ డివిజన్ లో పాదయాత్ర : హెమా సుదర్శన్ జిల్లోజు**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికి, అవినీతి ని పారద్రోలడానికి ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జాడు చలావ్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని రాజేంద్రనగర్ డివిజన్ కో ఆర్డినేటర్ హెమ సుదర్శన్ జిల్లోజు తెలిపారు. త్వరలోనే రాజేంద్రనగర్ డివిజన్ లో పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు.

## చెస్‌లో రాణిస్తున్న అత్తాపూర్‌కు చెందిన 16ఏళ్ల ధృవ తోట

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం): అత్తాపూర్ కు చెందిన 16 సంవత్సరాల వయస్సు కలిగిన ధృవ తోట దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతు 13వ ఇంటర్నేషనల్ చెస్ మాస్టర్ గా అరుదైన ఘనత ను సాదించారని, అత్తాపూర్ మాస్ట్రో చెస్ అకాడమీ కోచ్ అమిత్ పాల్ సింగ్ తెలిపారు. యూరప్ దేశాలలో, భారతదేశం లో జరిగిన అతి పెద్ద చెస్ టోర్నమెంట్స్ లలో అధ్భుతమైన ప్రదర్శనలతో ధృవ ఈ ఘనతను సాదించారన్నారు. ధృవ అత్తాపూర్ లోని మాస్ట్రో చెస్ అకాడమీ లో తర్ఫీదు పొందుతున్నాడని తెలిపారు.



చెస్‌లోరాణిస్తున్న ధృవ తోట

**ధృవ తోట సాదించిన విజయాలు :**

2023 నవంబరు లో హంగేరీ లో జరిగిన 1వ ఐఎం నార్మ్, సిక్స్ డేస్ బుడాపెస్ట్ ఐఎం టోర్నమె ంట్ లో అంతర్జాతీయ స్థాయిలో చాంపియన్ గా నిలిచారు.

2023 డిసెంబర్ లో స్పెయిన్ లో జరిగిన ఇంటర్నేషనల్ చెస్ లో పాల్గొని 18వ స్థానంలో సినీష్ చేశారు. 2025 అక్టోబరులో ఫ్రాన్స్ లో జరిగిన అనెమాసే చెస్ టోర్నమెంట్ లో 13 స్థానంలో నిలిచి బహుమతి గెలుచుకున్నాడు. 2025 నవంబరు లో ఐఎం నార్మ్ రౌండ్ రాబిన్ టోర్నమెంట్ లో చాంపియన్ గా నిలిచారు.




డాక్టర్ ప్రేమ్ రాజ్ యాదవ్ ను పరమార్శిస్తున్న బీజేపీ నగర అధ్యక్షుడు ఎన్ రామ్చందర్ రావు

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

### డాక్టర్ ప్రేంరాజ్ యాదవ్ ను పరమార్శిస్తున్న ఆ పార్టీ నగర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, తదితరులు

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం): ఈ నెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శంషాబాద్ కు చెం దిన డాక్టర్ ప్రేంరాజ్ యాదవ్ ను నగర బీజేపీ అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు శనివారం పరమార్శించారు. డాక్టర్ ప్రేంరాజ్ యాదవ్ త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ని ప్రార్థిసు న్నానన్నారు. ప్రేంరాజ్ ను పరమార్శించిన వారిలో బీజేపీ నాయకులు వై.శ్రీదర్, పి.మలేశ్ యాదవ్, ఈ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.







## కార్మికుడు మరణిస్తే విధి నిర్వహణలో ఇంత నిర్లక్ష్యమా

### మున్సిపల్ సంఘం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్, నవంబర్ 15(నమస్తే ఉదయం)కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న పాముల ఆంజనేయులు ఈనెల14 న విధులకు హాజరయ్యారు. శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ అతన్ని పేస్ స్కానింగ్ చేసి ఉదయం ఐదున్నర గంటలకు హాజరు తీసుకోవడం జరిగింది. అతను విధులు నిర్వహిస్తూ చెత్త తీసుకొని నర్సరీ దగ్గర చెత్తని తొలగించారు. మధ్యాహ్నం , నైట్ కూడ ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు ఈరోజు ఉదయం అతని కుటుంబ సభ్యులు విధులు నిర్వహించే దగ్గరికి వచ్చి మా నాన్న ఇంటికి రాలేదు అని వాకప్ చేయగా తోటి కార్మికులు ఇతరులు కలిసి చెత్త డంపింగ్ చేసే దగ్గరికి వెళ్లి చూడగా అతను అందులో కాలిపోయి శవమై కనిపించాడు. కుక్కలు కాళ్లు పీక తినడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె యేసురత్నం, రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ నరసింహా తో కార్మికుడు విధులు నిర్వహిస్తున్న సమయంలోనే మరణించడం జరిగింది. కనుక జిహెచ్ఎంసి సంస్థ నుండి ఆ కుటుంబానికి 30 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. ఆ కుటుంబానికి జిహెచ్ఎంసి నుండి వచ్చే అన్ని బెనిఫిట్స్ ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుని ఇంటికి వెళ్లి భార్యా పిల్లలని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాస్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మున్సిపల్ సంఘం అధ్యక్షులు ఉజ్జిని హరినాథరావు, చర్లపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



ఎగ్జోటిక్ పండ్ల తోటల పై రాసిన పాలసీ పేపర్ ను విడుదల చేస్తున్న శాస్త్రవేత్తలు

## ఎక్సోటిక్ పంటలతో భవిష్యత్తులో ఆదాయాలు మెరుగు

### ఉద్యాన వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం) : పత్తి, వరి తోనే 80శాతం వ్యవసాయం సాగుతున్న నేపథ్యంలో మారుతున్న పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు ఉద్యాన పంటల వైపు మారాల్సిన అవసరం ఉందని శ్రీ కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సుస్థిర వైవిధ్యానికి అధిక విలువ కలిగిన పండ్లు, పూల పంటలు అనే అంశంపై శనివారం రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సాగులో అధిక విస్తీర్ణంలో వ్యవసాయ పంటలు ఉన్నాయని, వాటి దిగుబడి తగ్గడంతో పాటు ఏక పంటల సాగు, పర్యావరణ మార్పుల నేపథ్యంలో రైతులకు తగినందగా లాభసాటిగా ఉండేందుకు ఉద్యాన పంటల వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉం దన్నారు. రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ ఎగ్జాటిక్ పండ్లు, పూల సాగు చేయాలంటే ముందుగా వాటి సాగు పద్ధతులను స్థిరీకరించాలని ప్రముఖ ఉద్యాన నిపుణులు డాక్టర్ ఎస్‌ఓ శిఖామణి ఆన్నారు. సుస్థిర సాగు ఉండేలా చూడాలన్నారు. నీటి వినియోగం పెంచేందుకు, పోషక విలువలను వినియోగదారులకు అందజేస్తునే తరచుగా బయ్యర్, సెల్లర్ మీటింగ్లు ఏర్పాటు చేయాలన్నారు. దాంతో వీటి సాగు పెరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సుస్తిర వైవిధ్యానికి ఎగ్జోటిక్ పండ్ల తోటలు అనే అంశంపై రచించిన పాలసీ పేపర్ ను రిలీజ్ చేశారు. కార్యక్రమంలో ఉద్యాన వర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్, డీన్ డాక్టర్ చీనా, విస్తరణ సంచాలకులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రశాంత్, డాక్టర్ డి.అనిత కుమార్, డాక్టర్ పిడిగెం సైదయ్య, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



మట్టి పరీక్షల గురించి అధికారులకు వివరిస్తున్న శాస్త్రవేత్తలు

## మట్టి పరీక్షలను ఖచ్చితంగా చేయాలి

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం) : మట్టి పరీక్ష కిట్స్ వాడే విధానాలపై శనివారం రాజేంద్రనగర్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్ కేంద్రంలో ని ప్రాంతీయ మట్టి పరీక్ష కేంద్రంలో రాష్ట్రంలోని మట్టి పరీక్ష కేంద్రాల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోదన సంస్థ శాస్త్రవేత్తల సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మట్టి పరీక్షా కిట్స్ వాడకం పై సీనియర్ శాస్త్రవేత్త బ్రజేంద్ర అధికారులకు వివరించారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ఉప సంచాలకులు డాక్టర్ కె నిర్మల, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కల్పన, అగ్రికల్చర్ ఆఫీసర్ డాక్టర్ శిరీష. డాక్టర్ మానస లు పాల్గొన్నారు. మట్టి పరీక్షలు చేసే విధానాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. నేల స్వభావం ను తెలుసుకున్నప్పుడే సరైన మోతాదులో ఎరువులు వేసి పంటల అధిక దిగుబడికి మార్గం చూపవచ్చన్నారు.



యువతనుద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ కరీం

## యువత మానసిక సవాళ్లను ఎదర్కోవాలి: డాక్టర్ కరీం

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం) : తమ భవిష్యత్తు పై దుష్ప్రభవాన్ని కలిగించే ఆలోచనలతో అప్రమత్తంగా ఉండాలని, జీవితంలో ఎదరయ్యే మానసిక సవాళ్లను ఎదుర్కొంటే ఆత్మవిశ్వాసమే ఆయుధంగా నిలుస్తుందని తెలంగాణ సైకాలజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం ఎ కరీం అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ లోని కో ఆపరేటివ్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో జాతీయ గిరిజన యువజన మార్పిడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎం ఎ కరీం మానసిక వ్యక్తిత్వంతో పాటు సమాజాభివృద్ధి అనే అంశంపై ప్రసంగించారు. మనోవికాసాన్ని పెంపొందించుకుని మానసిక ఒతి బిడివి ఆదిగమిస్తే జీవితంలో యువత ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు.

## నేడు కాటేదాన్, గగన్ పహాడ్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, నవంబర్ 15(నమస్తే ఉదయం) గగన్ పహాడ్, కాటేదాన్ విద్యుత్ సెక్షన్లలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం ఆదివారం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్లు రవీందర్, ప్రవీణ్ లు తెలిపారు. కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని గంగోత్రి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు షమా టెంట్ హౌస్ బాబా టెంట్ హౌస్, గణేష్ నగర్, టీఎన్జీవోస్ కాలనీ, అమ్మ గార్డెన్ పైనీర్ స్కూల్, గంగోత్రి లేన్ పారిశ్రామిక వాడ ప్రాంతం, గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఆర్ ఇ సి విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు తమిళనాడు హోటల్, డైమండ్ కంట, క్లాక్స్ హోటల్ లెన్, జి కాటేదాన్ అండర్ బ్రిడ్జి ప్రాంతం, గోల్డ్ డ్రాప్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వెంకటేశ్వర నగర్, చర్చి గల్లి, జి కాటేదాన్ బ్రిడ్జి, సాహెల్ ఫుడ్ విద్యుత్ స్పీకర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక ప్రాంతం, జల్పల్లి పారిశ్రామిక వాడ ప్రాంతంలలో విద్యుత్ సరఫరా నిలుపు వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# కుటుంబం సమాజానికి మూల స్థంభం వంటిది

బుద్వేల్, నవంబరు 15 (నమస్తే ఉదయం) : కుటుంబం సమాజానికి మూల స్థంభం అని మం చి కుటుంబం విలువలతో సమాజాభివృద్ధికి పునాది వేస్తారని విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు అర్ అనురాధ, ఆర్ఎస్ఎస్ సేవికా సమితి సభ్యులు కె. విజయలక్ష్మీలు అన్నారు. శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ లో శనివారం సప్త శక్తి సంఘం కార్యక్రమాన్ని మహిళలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి.ఆర్చన జయప్రకాశ్ తో పాటు పొదుపు సంఘం మహిళా అధ్యక్షురాలు మంజుల లను సన్మానించారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత అని సూచించారు. కుటుంబంలో స్త్రీ క్షమా, మాతృ, ధైర్య, వివేకాలు కలిగి ఉండాలన్నారు. అడ, మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండ వారిని పెం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కె శ్రీనివాస్, కమిటీ సభ్యులు సదాల చంద్రారెడ్డి, జి.అనిల్, కందాడ జంగారెడ్డి, గుమ్మడి మోహన్రెడ్డి లు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ ను సన్మానిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిరం సభ్యులు..



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733